22-4-35

మొదటిఆట

6 గంటలకు

సోమవారం

రెండవఆట

9 గంటలకు




నెల్లూరు న్యూటాకి పిక్చర్ హాలులో.

శ్రీకృష్ణ



తులాభారం

గొప్ప తెలుగుటాకీ



కపిలవాయి రామనాధశాస్త్రి
(నారద)

ఋష్యేంద్రమణి
(సత్య)

## శ్రీవిక్రమపురి సాహిత్య సమితి.

### నవలల రచన.

సైసమితి వారియాజమాన్యమున 12-4-1936 సాయంత్రము పెల్లూరుపురమందిరమున శ్రీయుతులు తూములూరు శివరామయ్యపంతులుగారు "నవలల రచన"ను గురించి ఉపన్యసించిరి. శ్రీమాన్ యస్. యస్. నరసింహాచార్యులు బి. ఏ., బి. యల్., సబ్ జడ్జిగారు అధ్యక్ష్యము వహించిరి.

ఉపన్యాసకులు తనకు నవలల చదుటయందు చిన్నతనమునుండి అభిలాష యెక్కువయగుటచేత అనేకనవలలు చదివితిననియును, ఇంకను వానినింటను వుటయందలి అభిరుచి తగ్గలేదనియు పలుకుచు, నవలలను పఠించుటవలన తనకుగలిగిన అనుభవములను యీయుపన్యాసమున నుడువదలచితి ననియు పలికిరి. నవలలరచించుట ఇటీవల ప్రారంభమయిన దనియు, నాటకములు పూర్వము శిష్టరచనలుగ నుండినను, సాధ్యమయినంత వరకు నాటకములు మానవజీవితమును ప్రదర్శించుటకు సంకల్పించినను, నవలలయందలి ప్రాశస్త్యములు నాటకములకు లేవనిరి. పాత్రలభావ రహస్యములు పాఠకులు నవలలందువలె నాటకములలో గ్రహింపసాధ్యముగాదు. గ్రంథకర్త నవలలందు సర్వమును చిత్రించును నాటకమున నటులగాదు. మొదట వస్తువును సేకరించుటయందే సగము కష్టము తేలిపోవును. తర్వాత పాత్రపోషణము కష్టతరమయినది. మానవ స్వభావమును గ్రంథకర్త చక్కగానెరింగి యుండవలయును. అనేకనవలలు అపజయము నొందుటకు కారణమిదియే. ఆంధ్రభాషయందు రచింపబడుచుండు వందలకొలది నవలలో నొక్కటియయినను, నిష్కళంకమయినది లేదు. నవల సంకల్పము నెరవేరదు. ఇంతకు కారణము గ్రంథకర్తయందలి లోపములే. భావములు స్పష్టముగనుండవు. కథవిపులముగ నడువదు. ఒకఘట్టమున కొకఘట్టమునకు ఉచితమగు సంబంధముండదు. ఇకభాషయును సమయోచితముగ నుండదు. చక్కని వ్యాకరణమునకు లోబడిన భాషయుండ నవసరములేదు. భావములు సులభగ్రాహ్యములగుటకు తగినభాష నుపయోగించిన చాలును.

నవలలు అనేకరకములైనవి. చారిత్రాత్మక, సాంఘిక, వైజ్ఞానిక, పరిశోధక మొదలయినవి గలవు. చరిత్రనవలలను చిత్రించుటయందు డ్యూమాస్, స్కాట్ అప్రతిమానులు. చరిత్రకు సంబంధించిన కొంతవస్తువును స్వీకరించి, నాటి ప్రసిద్ధపురుషుల పాత్రలను చిత్రించుట నిర్మించి, వారియట్టియు, గ్రంథకర్త కథను కాలాను రసముగ నల్లుచుండును. పురాతన జీవితమును చదువరులకు పరిస్ఫుటముగ చిత్రించుటయే గ్రంథకర్తధర్మము. తన్మూలమున చరిత్రయందును, చారిత్రాత్మక పురుషులయందును చదువరుల కభిమానము పెంపొంద జేయబడుచున్నది. పరిశోధక నవలలందు లోపములు గన్పడుచున్నవి. పరిశోధనయందు క్రమము తప్పిపోయి, కథజరుగక పోవుటవలన నవలనిర్మాణమునకే లోపము గలుగుచుండును.

నవలలరచించుటయందు ముఖ్యముగ గమనింపవలసిన విషయములు కొన్నిగలవు. జీవితానుభవము, వివిధరకముల జీవితముల సామరస్యము స్వకల్పనా సామర్థ్యము, విశాల విజ్ఞానము, కులధిశైలి, రసభూయిష్టమగు లలిత రచన, అత్యవసరములు. స్వకపోకల్పనముగను సాలుమాలి భాష, భావసౌర్యము పలుమారు ఆంధ్రనవలలందు గన్పడుచున్నది. గ్రంథకర్త వస్తుపోషణయందు సర్వస్వాతంత్ర్యముల నుపయోగించవచ్చును. ప్రకృతి నిర్మాణముతో తనభావనా చమత్కృతిని కళవింపజేయు సామర్థ్యముండవలెను. చదువరుల భావవికాసమునకు తోడ్పడవలయును గాని, వారికి చీదరకలిగించి, విసుగు పుట్టించునట్లు చేయరాదు. నవలగుణపారమును నిరూపించుటయేగాక ప్రపంచతత్వమును నరుణముగ నుండవలయునని.

నవలారచనయందలి ముఖ్యోద్దేశము చదువరులకు ఆనందము కలుగజేయుట యగును గనుక నవల విమర్శతోగూడిన నాటకము అగుచున్నదను కొన్నితుదిపలుకులతో అధ్యక్షులు సభ ముగించిరి.

---

### విచిత్రతర జ్యోతిషము.

జాతకమున్నా—లేకున్నా—"ప్రశ్న" యని వ్రాసి, పైము వ్రాయుడు. 2 ప్రశ్నలకు ప్రశ్న జవాబులు రు, 1. సం॥ ఫలం రు. 1, జీవితచరిత్ర రు. 3. శ్రీ మేధా అప్పలింగాజొతిష్కుల్.

కొత్తగ్రహారం, కాసీబుగ్గ పోష్టు. (గంజాం.)

---


పండిత డి. గోపాలాచార్యులువారి

## జీవామృతము

ప్రస్తుత కాలములో అలసటచే ఆరోగ్యము చెడి, కుప్పించి, పటుత్వముతప్పి, నరముల దుర్బలత్వముచేతక్కు, శిరోభారము, పిత్తవికారముచే బాధపడుచున్నారు. ఈవ్యాధులు శరీరమునందు నాటుకొనుటకు ముందుగనే వాటినిపారద్రోలవలెను. దీనికి జీవామృతమొక్కటే శరణ్యము. అది అతి త్వరితముగ రక్తమును వృద్ధిచేసి, నరములను బలపరచి, నష్టమయిన జవసత్వములనిరియు కలుగజేసి, మానసశక్తి ఉల్లాసము కల్గించి, సంపూర్ణారోగ్యవంతులుగ చేయును.

ప్రతిషాపులో దొరకును: పెద్ద సీసా రు 3-4-0.
చిన్న సీసా రు 1-12-0.

తయారు చేయువారు: ఆయుర్వేదాశ్రమము

పోష్టుబాక్సు నెం 287, మద్రాసు


---

## రతిమాత్రలు.

స్త్రీ పురుషులకు ఆనందములో తనివితీర్చుట కివియే? భూమండలములో మదించిన స్త్రీల గర్వభంగమొనర్చుటకు కనిపెట్టబడినది.

ఇందు రస విషాదులు చేర్చక కస్తూరి, బంగారు, హిమాలయపర్వత వనమూలికలతో గొప్ప యోగీశ్వరువద్ద గ్రహించి మునలితనము లోకములో లేకుండజేయుటకు వీర్యపటుత్వము లేని వారికి లేపశక్తి కలిగించుటకు సంతానప్రాప్తిలేని స్త్రీలకు పుత్రబిక్ష పెట్టుటకు ప్రయత్నించి ఈ మహాయోగరాజము వెల్లడిచేయుట కవకాశము కలిగించితిమి. సందేహించక వాడితురు, లేదా విచారించిన లాభమున్నదా? గుణములేనిచో డబ్బు వాపసుచేతుము. అరగంటలో వీర్యమును రాయివలెజేసి రమించుటకు ఉల్లాసముకలిగించి పురుషాంగములు లావుపొడవు కలిగించి దృఢమై తిరిగి యెంతటి మదాంధురాలనైనను వశ్యమై చేతులుజోడించి నమస్కరించునట్లు చేయుటలో పీటికంటే వేయివెలగల మందులైనను గవ్వకైన పనికిరావు. మాచెదరేల కార్డువ్రాయుము.

డాక్టరు　　60 మాత్రలు 5-0-0

ఎ. సాంబమూర్తి.　　కాంపిల్కు 30 మాత్రలు రు. 3-0-0.

---


## విజయలక్ష్మీ జనరల్ అష్యూరెన్సు కంపెని

### లిమిటెడ్

### హెడ్డాఫీసు:—మద్రాసు

ఛేర్మెను

సామి వెంకటాచలం శెట్టిగారు, ఎం. ఎల్. ఏ.

మేనేజింగు ఏజంట్లు:

మెసర్సు పున్నయ్య, వెంకయ్య అండ్ కంపెని. లిమిటెడ్

| | | |
|---|---|---|
| అథరైజుడు మూలధనము | రు. | 5, 00, 000 |
| జారీచేయబడిన వాటాలు మొత్తం | | 1, 10, 000 |
| చెల్లించిన మూలధనం | | 1, 05, 000 |

| | 1933 | 1934 | మొత్తం. |
|---|---|---|---|
| | (7 నెలకు మాత్రిమే) | | |
| ప్రపోజల్సుచేయబడినవి | 10,20,000 | 16,10,000 | 26,30,000 |
| జారీచేయబడినపాలసీలు | 7,02,000 | 13,00,000 | 20,02,000 |

కరెన్సీ కంట్రోలరువద్ద రు 52,000లను గవర్నమెంటు బాండులమూలమున, పాలసీదారుల సెక్యూరిటీకొరకై యుంచబడినది.

ప్రతిచోటను పలుకుబడిగల ఏజంట్లుకావలెను. మంచికమీషను యివ్వబడును.

వివరములకు:—

మేనేజరు

విజయలక్ష్మీ జనరలు అష్యూరెన్సు కంపెని, లిమిటెడ్,

మద్రాసు.


---


ఒకఅణాబిళ్ల పంపిన శాంపిల్ ఉచితము!

## ఇండో-బామ్




ఇతర అంజనములు, బాములువలె యుండదు. ఒకతూరి వాడినవారు మరల మరల వాడుచు స్నేహితులకు సిఫారసు చేయుచున్నారు. తలనొప్పులు, పొన్నపునొప్పులు, వాయువుపోటు చెన్నుపోటు, పంటినొప్పి, జలుబు, దగ్గమొదలగు బాధలను పోగొట్టును. అన్నివిధములగు నొప్పులకు బాధలకు సిద్ధౌషధము.

ప్రతిచోట్లను ఏజంట్లు కావలెను.

చిక్కనిదన్పించహో బుడ్డి 1-8 రు 0-3-0. 3 బుడ్లు 1-4-0

పోష్టుఖర్చులు వేరు

నెల్లూరు ఏజంటు:-
పొన్నూరు లక్ష్మయ్య శెట్టి.

కార్నిక్ బ్రదర్సు, గిర్గాం,
బొంబాయి.

### రెడ్డి పుబ్బసనివారణి

1/4 ఔన్సు కట్టెంపు జలముచేర్చి కీవించిన ఉబ్బస దగ్గును తక్షణమే హరించి ప్రాణమునకు సుఖమును, మనస్సునకు ఆనందమును, దేహమునకు ఆరోగ్యమును కలిగించును.

1/2 ఔను రు 2-4-0
1/4 ఔను రు 1-4-0

జి. మొరకల రెడ్డి
ప్రొప్రైటరు.
శ్రీ చె. ఆ. రెడ్డి ఫార్మసూటికల్ వర్క్సు, ప్రొద్దుటూరు.



## జమీన్ రైతు ముద్రణాలయము

—(o)—

అందమగు అచ్చుపనులు.

మా ముద్రణాలయమున అచ్చుపనులు అందముగా చేసి యివ్వబడును. బుక్కు వర్కు కూడా చేయబడును. ఒకమారు ప్రయత్నించి చూడుడు.

మేనేజరు
జమీన్ రైతు ముద్రణాలయము,
గాంధీ చౌకు, నెల్లూరు.



### ఉచిత చికిత్స

స్త్రీవ్యాధులకు — గనేరియాకు

స్త్రీ వ్యాధులు, సుఖవ్యాధులు, వాని వలన కలిగిన కీళ్ళనొప్పులు గండమాలాదులకు పదిసంవత్సరముల అనుభవముపై చికిత్స వ్యాధి ఎంత తీవ్రముగనున్ననుసరే. బీదలకు గనేరియాకు 30-4-35 వరకు చికిత్సయిచ్చెదము.

పంతంగి సుబ్రహ్మణ్యశర్మ,
అత్తితోట, నెల్లూరు



తే 22-4-35 ది సోమవారము కలకత్తా గొప్ప ప్రారంభ దినము.

కాళీ ఫిలింకంపెనీవారిచే
ఆర్. సి. ఎ. ఫోటో ఫోన్ యంత్రము మీద
తయారుకాబడిన
భక్తిరసప్రధానమగు అపూర్వ తెలుగు టాకీ

# శ్రీకృష్ణ తులాభారం

ఆంధ్ర తమిళ రంగములయందు తమ మృదు మధుర గాన, అత్యద్భుత నటనా కౌశల్యములందు నిరుపమాన ప్రఖ్యాతిగాంచిన అసమాన నటసమ్మేళనముతోడను, నేత్రానందకరములగు అపూర్వ దృశ్యములతోడను, కన్నులుమిరుమిట్లుగొలుపు సెటింగులు దుస్తులతోడను, తయారుకాబడినది. గ్రామఫోనురికార్డులందు తనగానమాధుర్యముచే ఆంధ్రప్రజాదరణమును చూరగొనినపాటలన్నియు యిందుపాడబడి, ఆంధ్రనటకులకెంతయు అపూర్వకీర్తి బడయజేసిన,

రంగమార్తాండ కపిలవాయి రామనాథశాస్త్రిగారు (నారద)

| | |
|---|---|
| కృష్ణ:—యస్. జయసింగుగారు [మైలవరంకంపెనీ] | సత్య:— మిస్. ఋష్యేంద్రమణి [బెజవాడ] |
| అక్రూర:—యస్. పి. లక్ష్మణస్వామిగారు [కాకినాడ] | రుక్మిణి:— ,, డి. సభారంజని [గుంటూరు] |
| వసంతక:—ఆంధ్రచార్లి చాప్లిన్. జి. జోగినాథంగారు [కాకినాడ] | రాధ:— ,, ప్రేమలత |
| వసుదేవ:—ఆర్. వెంకట్రామయ్యగారు [కాకినాడ] | నళిని:— ,, లక్ష్మీరాజ్యం [బెజవాడ] |
| ఇంద్ర:—డి. ఎస్. ఎన్. శాస్త్రిగారు [చికాకోలు] | మిత్రవింద:— ,, డి. కాంచనమాల [తెనాలి] |
| సాత్యకి:—టి. యస్. సోమయాజులుగారు బి. కాం. | సచీదేవి:— ,, పి. సీతారాం |
| బలరా:—టి. హనుమంతరావు గారు [బెజవాడ] | |

టాపికల్ సీనులు:- { అర్ధోదయం 10 లక్షలజనం—కాళీఘట్టం దక్షిణేశ్వర దేవాలయం— రామకృష్ణపరమహంసబేలూరుమఠ్ - బెనారస్ సిటి—కాశీదేవాలయం— కలకత్తా—హుగ్లీనది, గంగానది పవిత్రసీనులు చూపబడును.

నెల్లూరు క్రొత్తహాలులోను బెజవాడ, రాజమండ్రి కాకినాడ, విజయనగరం పట్టణములలో ప్రదర్శింపబడును.

కె. జె. రెడ్డి,
3/7, తాతాముత్తియప్ప వీధి, జి. టి. మద్రాసు.


సంపాదకుడు, ముద్రాపకుడు, ప్రకాశకుడు, నెల్లూరు వెంకట్రామానాయుడు, జమీన్ రైతు ప్రెస్, గాంధీనాయ్, నెల్లూరు.